క్లుప్తంగా

ఘనంగా బొత్స సందీప్ జన్మదిన వేడుకలు



చీరలు, పండ్లు పంపిణీ చేస్తున్న సతీష్, గౌరీదేవి

నెల్లిమర్ల: ధీర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కుమారుడు డాక్టర్ బొత్స సందీప్ పుట్టినరోజు వేడుకలు నెల్లిమర్లలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గంటా సత్యనారాయణ (సతీష్), 15వ వార్డు కన్వీనర్ గంటా గౌరీదేవి ఆధ్వర్యంలో పేదలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. బొత్స అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సందీప్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను సతీష్, గౌరీదేవి కొనియాడారు. కార్యక్రమంలో న్యాయవాది అప్పికొండ రవికుమార్, గంటా మధు, కృష్ణమోహన్, పాపారావు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు



దేవతామూర్తులకు హారతిస్తున్న అర్చకుడు

విజయనగరం రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం రామనారాయణంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు వీజే చాణక్య, జీజే హర్ష ఆధ్వర్యంలో దేవతామూర్తులకు కలశ స్థాపన, తిరుప్పావై పారాయణం, సేవాకాలం, కుంకుమార్చన, ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌ఓ సంఘ నాయకులు

విజయనగరం ఫూల్‌బాగ్: విద్య, ఉపాధి రంగాల సంక్షోభం - పాలకుల విధానాలు - విద్యార్థి, యువజన కర్తవ్యాలు అనే అంశంపై ఈనెల 22న గుంటూరులో జరగబోయే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పీడీఎస్ఓ రాష్ట్ర సహాయకార్యదర్శి కె.గౌతమి, ఎన్ వైఎస్ ఎమ్.అప్పలరాజు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి. గిరిప్రసాద్, ఎస్. దిలీప్, బి. రాకేష్, సీహెచ్ దిలీప్‌కుమార్, రిషి, ఎ. దినేష్, జి. నాగరాజు, బి. రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా శ్రీనివాసుని కల్యాణం



స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకుడు నరసింహాచార్యులు

విజయనగరం టౌన్: తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మంటపం ఆవరణలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామివారి కల్యాణాన్ని ఆదివారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు పీవీ.నరసింహాచార్యుల ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ ఆవరణలో హోమం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్షకు స్పందన

విజయనగరం అర్బన్:

ఆర్‌కే ఎడ్యుకేషన్ సంస్థలోని ఆర్‌కే ఐఐటీ-జేఈఈ అండ్ నీట్ అకాడమీలో పదోతరగతి విద్యార్థుల ప్రవేశానికి జిల్లా వ్యాప్తంగా ఆరు పట్టణాల్లో ఆదివారం నిర్వహించిన ఆర్‌కే సాట్-2024 స్కాలర్‌షిప్ పరీక్షకు విశేష స్పందన లభించింది. జిల్లా కేంద్రం విజయనగరంతో సహా బొబ్బిలి, రాజాం, చీపురుపల్లి, ఎస్.కోట, గజపతినగరం పట్టణాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు 1,350 మంది హాజరయ్యారని సంస్థ అధినేత కోలా రామకృష్ణారావు తెలిపారు. పరీక్షలో ప్రతిభ చూపిన వారికి 40 శాతం ఫీజురాయితీని స్కాలర్‌షిప్‌గా ప్రకటించామని పేర్కొన్నారు.

పదవీ విరమణ సామాజిక సేవకు అడ్డుకాకూడదు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- ఘనంగా అఖలభారత పింఛన్‌దారుల దినోత్సవం



హాజరైన పింఛన్‌దారులు



మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం అర్బన్: పదవీ విరమణ అనేది సామాజిక సేవలకు అడ్డుకాకూడదని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. అఖిల భారత పింఛన్‌దారుల సంఘ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పింఛన్‌దారుల సంక్షేమ భవనం ప్రాంగణంలోని పింఛన్‌దారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, సామాజిక సేవలో పింఛన్‌దారుల పాత్ర కీలకమన్నారు. పింఛన్‌దారులు సమష్టిగా కృషిచేస్తే ఎన్నో విజయాలు సాధించవచ్చన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, విధి నిర్వహణలో అందించిన సేవలను భవిష్యత్‌లో కూడా సమాజానికి అందించాలన్నారు. పింఛన్‌దారులు తమ అనుభవంతో సమాజాభివృద్ధికి సహకరించాలని ఆకాంక్షించారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సంఘం తరఫున ఏ కార్యక్రమం తలపెట్టినా పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం 75 సంవత్సరాల పైబడిన వారిని సత్కరించారు. అలాగే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా ఖజానా, అకౌంట్స్ ఆఫీసర్ ఆర్ఎఎస్ కుమార్, డీవీ రమణ, కె. మురళి, జీఆర్ రాఘవరాజు, పెద్దింటి అప్పారావు, జి.నారాయణ, ఎం.సూర్యనారాయణ, వి.సూర్యనారాయణ, సీహెచ్.త్రినాథ్‌ప్రసాద్, రామానుజరావు, వీఎస్ఆర్ నాయుడు, ఎస్.లక్ష్మణరావు, ఎస్.సత్యంనాయుడు, కె.సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల కబడ్డీ పోటీలను విజయవంతం చేయండి



రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీల ట్రోఫీలు, టీ షర్టులు ఆవిష్కరిస్తున్న కోలగట్ల శ్రావణి, తదితరులు

- కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 19, 20, 21 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పిలుపునిచ్చారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పోటీలను మహిళలంతా వీక్షించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పోటీలు నిర్వహించే మహిళా పార్కు ప్రాంగణంలో మరో డిప్యూటీ మేయర్ ముచ్చు లయయాదవ్, ఏఎంసీ చైర్‌పర్సన్ శశిభార్గవి, కార్పొరేటర్లతో కలిసి క్రీడాకారులకు అందజేసే టీ షర్టులు, ట్రోఫీలను ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మహిళలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారన్నారు. అందుకే ఆయన జన్మదినం రోజున మహిళా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఇప్పటికే తమ వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. క్రీడాకారులకు మూడు రోజుల పాటు భోజన, వసతి సదుపాయాలు సమకూరుస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ లంక వరలక్ష్మి, పొట్నూరు పద్మ, కార్పొరేటర్లు తాళ్లపూడి సంతోషికుమారి, దుప్పాడ సునీత, రేగాన రూపాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా భక్తి పాటల పోటీలు

విజయనగరం టౌన్: రోటరీ దశగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని కొత్త అగ్రహారంలో ఉన్న అకాడమీలో ఆదివారం భక్తిసంగీత పోటీలను నిర్వహించారు. అకాడమీ గౌరవాధ్యక్షుడు డీవీ.శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ఈ నెల 23వ తేదీ సాయంత్రం పేర్రాజు 101వ జయంతి సభలో ప్రశంసాపత్రం, మెమెంటోలతో సత్కరిస్తామని అకాడమీ ప్రతినిధులు తెలిపారు.

జిల్లా ఖ్యాతి ఇనుమడింపజేయాలి

- నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి



ఆహ్వానపత్రికలను ఆవిష్కరిస్తున్న నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం టౌన్: అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో సాహితీవేత్తలు జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి ఆకాంక్షించారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో జనవరి 5,6,7 తేదీల్లో నిర్వహించనున్న రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభల ఆహ్వాన పత్రికలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విజయనగరం జిల్లా నుంచి 25 మంది కవులు, కళాకారులు మహాసభల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి భోగరాజు సూర్యలక్ష్మి మాట్లాడుతూ, డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించే కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ సాహితీవేత్తలు, ప్రముఖులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు కట్టమూరి చంద్రశేఖర్, అనురాధ, ఎస్.సంతోష, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి

- ఆర్‌డబ్ల్యూఎస్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రాజారావు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రాజారావు

నెల్లిమర్ల: గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్స్ అందరూ తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఐక్యంగా పోరాడాలని ఆర్‌డబ్ల్యూఎస్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వినుకొండ రాజారావు పిలుపునిచ్చారు. మండలంలోని రామతీర్థంలో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన నీటి సరఫరా విభాగం, సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ వర్కర్స్‌తో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న రెండు లక్షల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను 'ఆప్కోస్'లో చేర్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకోవడానికి వచ్చే ఏడాది జనవరి ఆరో తేదీన విజయవాడలో రాష్ట్రస్థాయి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు రాజారావు తెలిపారు. సభకు ఉద్యోగులంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాయుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌బాబు, విజయనగరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పేదింటికి కొడుకయ్యాడు..



పింఛన్ అందిస్తున్న గ్రామ వలంటీర్



రోగికి పింఛను అందిస్తున్న గ్రామ వలంటీర్

- నెలా నెలా పింఛన్ డబ్బులతో బతుకు వెళ్లదీస్తున్న పెన్షన్‌దారులు
- కుటుంబ సభ్యులపై తగ్గిన భారం
- ఠంచన్‌గా అందుతున్న పింఛన్

విజయనగరం రూరల్: మునిపటిలా వేచి చూసే ధోరణి లేదు. పింఛన్లు ఆలస్యం అవుతున్నాయన్న ఆందోళన అసలే లేదు. వృద్ధాప్యంలో కుటుంబ సభ్యులకు భారం అవుతున్నామన్న బాధ లేదు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఒక మనవడిలా, కొడుకులా, అన్నలా, తమ్ముడిలా బాధ్యత వహించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్ డబ్బులు పంపిస్తున్నాడు. ఇంతకంటే ఏమి కావాలంటూ పింఛన్లు అందుకుంటున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, డప్పు కళాకారులు తమ సంతోషాన్ని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఉన్న అభిమానంపై వ్యక్తం చేస్తున్న మాటలివి. విజయనగరం మండలంలో 13 గ్రామ సచివాలయాలు ఉండగా వాటి పరిధిలో 22 గ్రామ పంచాయతీలున్నాయి. 2019కి ముందు తెలుగుదేశం పార్టీ హయాంలో రూ. 1000 చొప్పున కేవలం 3900 పింఛన్లు మాత్రమే వృద్ధులు, వితంతువులు, ,వికలాంగులు, కళాకారులకు అందించేవారు. దీంతో పాటు వీరంతా పంచాయతీ కార్యాలయాల చుట్టూ వారం రోజులపాటు కాళ్లరిగేలా తిరిగితే గాని పింఛన్లు అందుకునే పరిస్థితి ఉండేది కాదు. తాను అధికారంలోకి వస్తే వెయ్యి రూపాయల పింఛన్‌ను దశలవారీగా రూ. 3 వేలకు పెంచుకుంటూ పోతానని ప్రజలకు హామీనివ్వడమే కాకుండా.. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రస్తుతం ప్రతి లబ్ధిదారునికి వలంటీర్ల ద్వారా రూ. 2750 చొప్పున వారి ఇంటి వద్దనే అందిస్తున్నారు. విజయనగరం మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం 6,339 మందికి పింఛన్ల రూపంలో ప్రతి నెలా రూ. 1,74,32,200 నగదు అందిస్తున్నారు. కొత్త సంవత్సరం కానుకగా వచ్చే నెల 1 నుంచి రూ. 3 వేలు అందిస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సచివాలయాల వారీగా పింఛన్లు అందుకుంటున్న లబ్ధిదారులు	
సారిక	353
మలిచర్ల	417
చెల్లూరు	534
నారాయణపురం	429
దుప్పాడ	671
కొండకరకాం	578
ద్వారపూడి	416
బియ్యాలపేట	413
రాకోడు	547
జొన్నవలస	537
కోరుకొండ	761
గుంకలాం	683
గొల్లలపేట	493

మనవడిలా ఆదుకుంటున్నాడు



ప్రతి నెలా ఒకటో తారీఖున వలంటీర్ ఇంటి వద్దకే తీసుకువచ్చి రూ. 2750 నగదు అందిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక మనవడిలా మా ఆరోగ్యం, బాగోగుల కోసం ఆలోచించడం ఆనందంగా ఉంది. – గంగిరెడ్ల పైడితల్లి, వృద్ధాప్య పింఛను లబ్ధిదారు, చెల్లూరు గ్రామం

కుటుంబ సభ్యులపై భారం తగ్గింది



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక కొడుకులా మా బాగోగులు పట్టించుకోవడం ఆనందంగా ఉంది. గ్రామ వలంటీర్ ప్రతి నెలా ఒకటో తారీఖున ఉదయం 5.30 గంటలకే ఇంటికి వచ్చి పింఛను అందిస్తున్నారు. అలాగే మా ఆరోగ్యం కోసం గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించడం వల్ల కుటుంబ సభ్యులపై భారం తగ్గింది

– బోడసింగి పైడితల్లి, వృద్ధాప్య పింఛను లబ్ధిదారుడు, చెల్లూరు గ్రామం

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని సత్కరిస్తున్న జర్నలిస్టులు

విజయనగరం: ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర పోషించే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. డెంకాడ మండలం చినతాడివాడలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో చిన్న, మధ్యతరహా పత్రికల కార్తీక వనసమరాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, విజయనగరం జర్నలిస్టులతో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందని గుర్తుచేసుకున్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలలకు సంబంధించి అర్హులైన వారందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. అందరి సహకారంతో కార్పొరేషన్ హోదా దక్కించుకున్న విజయనగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. ఇందుకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్లను జర్నలిస్టులంతా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు అల్లు సూరిబాబు, పంచాది అప్పారావు, శివప్రసాద్, కేజే శర్మ, సముద్రాల నాగరాజు, మహాపాత్రో, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి..

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్

నెల్లిమర్ల: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు కోరారు. మండలంలోని కొత్తపేటలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 31వ జిల్లా మహాసభలు రెండోరోజు ఆదివారం కూడా కొనసాగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిరంతరం పోరాటం సాగిస్తోందన్నారు. విజయనగరం జిల్లాలో ఏ విద్యార్థికి ఎటువంటి సమస్య వచ్చినా మొట్టమొదట స్పందించి ఆ సమస్యలు పరిష్కారం చేయడానికి కృషి చేసే సంఘం భారత విద్యార్థి ఫెడరేషన్ అని స్పష్టం చేశారు. జిల్లాలో ఒక ఎమ్మెల్యే కూడా సాధించలేని ఒక కాలేజ్ హాస్టల్‌ను భారత విద్యార్థి ఫెడరేషన్ విజయనగరం జిల్లా కమిటీ పోరాడి సాధించడం అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నూతన కమిటీ సభ్యులు వీరే..

ఎస్ఎఫ్ఐ విజయనగరం అధ్యక్ష, కార్యదర్శులుగా డి. రాము, సీహెచ్ వెంకటేష్ ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పి. రామ్మోహనరావు, వి. చినబాబు, సీహెచ్ రామకృష్ణ, జె. రవికుమార్, ఎం. సౌమ్య, ఎం. వెంకీ, కోశాధికారిగా ఎం. హర్ష, జిల్లా సహాయ కార్యదర్శులుగా జగదీష్, సమీరా, పి. రమేష్, కె రమేష్, హరికృష్ణ, లావణ్య ఎన్నికయ్యారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి..



గడప గడపకు.. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల: రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని 5, 6 వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నదీ, లేనిదీ ఎమ్మెల్యే ఆరాతీశారు. పథకాల ద్వారా ఎంతమేరకు లబ్ధి పొందారో వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి గడపకూ సంక్షేమం అందించడమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు.

కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ పి. బాలాజీప్రసాద్, మేనేజర్ విశ్వేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గంటా సతీష్, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్, మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాపడ శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, సచివాలయ కన్వీనర్ రవ్వా నాని, పైల మురళి, బూర సత్యనారాయణ, ఇడదీసి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరానికి స్పందన



ఉచిత నేత్ర వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు



నెల్లిమర్ల: వైద్యశిబిరానికి హాజరైన ప్రజలు

విజయనగరం: ధీరా ఫౌండేషన్ అధినేత డాక్టర్ బొత్స సందీప్ జన్మదినం సందర్భంగా వాట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన లభించింది. నగరంలోని 25వ డివిజన్‌సున్న బట్టీ వీధిలో నిర్వహించిన కార్యక్రమంలో 90 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కొంతమందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాట్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు నేటిపల్లి పృథ్వి మాట్లాడుతూ డాక్టర్ సందీప్ బాబు ధీరా ఫౌండేషన్ ద్వారా ఎనలేని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆయన బాటలోనే వాట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కూడా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కృష్ణవేణి, వినోద్, చక్రవర్తి, మోహన్, విజయ్‌చలక్కీ పాల్గొన్నారు.

సారిపల్లిలో..

నెల్లిమర్ల: మండలంలోని సారిపల్లిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందన లభించింది. గ్రామానికి చెందిన ప్రముఖ రేడియో ఆర్టిస్ట్ మజ్జి ఆదినారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మజ్జి భాస్కరరావు ఏర్పాటు చేసిన శిబిరంలో అధిక సంఖ్యలో రోగులు పాల్గొని, చికిత్స పొందారు. విశాఖకు చెందిన అనిల్ నీరుకొండ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సేవలందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు,యువత పాల్గొన్నారు.